సాధారణ ఉప్పు, దాని సంఘటిత మూలకాలు

క్లోరిన్

- ప్రయోగ శాలలో క్లోరిన్‌ను ఏవిధంగా తయారు చేస్తారు?

జ. HCl వాయువుని MNO_2 చర్యజరపడం ద్వారా

- క్లోరిన్ వాయువు రంగు?

జ. ఆకుపచ్చ–పసుపు రంగు

- నీటిలో కరిగిన క్లోరిన్‌ను ఏమంటారు?

జ. క్లోరిన్ జలం

- క్లోరిన్ మండే కొవ్వత్తిని ఆర్పివేయడం ద్వారా ఏం గ్రహించవచ్చు?

జ. క్లోరిన్ దహనశీలికాదు, దహన దోహదకారి కాదు.

- వేడి టర్పంటైన్ తైలంలో ముంచిన వడపోత కాగితాన్ని నల్లని మసిగా మార్చేది?

జ. క్లోరిన్ వాయువు

- ఫాస్పరస్ పెంటాక్లోరైడ్ సంకేతం?

జ. PCl_5

- అధిక అమ్మోనియా సమక్షంలో క్లోరిన్ అమ్మోనియం క్లోరైడ్‌తో పాటు వెలువరించే వాయువు?

జ. నైట్రోజన్ వాయువు

- అధిక క్లోరిన్ అమ్మోనియాతో చర్యనొంది ఏర్పరచే పదార్థం?

జ. నైట్రోజన్ ట్రై క్లోరైడ్(NCl_3)

- సోడియం హైపోక్లోరైట్ ఫార్ములా?

జ. $NaOCl$

- వేడిగా ఉన్న గాఢ NaOHతో క్లోరిన్ చర్య జరిపి ఏర్పరిచే పదార్థం?

జ. సోడియం క్లోరేట్

- సోడియం క్లోరేట్ సంకేతం?

జ. $NaClO_3$

- క్లోరిన్ వాయువు రంగును మాయం చేసే రసాయన చర్య?

జ. $H_2S+Cl \rightarrow S + 2HCl$

- తడిసిన రంగుపూల రంగును విరంజనం చేసే వాయువు?

జ. క్లోరిన్

- నీటిలో క్లోరిన్ చర్య పొందితే ఏర్పరిచే ఆమ్లం?

జ. హైపోక్లోరస్ ఆమ్లం($HOCl$)

- తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో ఉంచితే ఆపూల రంగును వివర్ణం చేసేది?

జ. ఆక్సిజన్.

- బ్లీచింగ్ పౌడర్‌కి మరోపేరు?

జ. విరంజన చూర్ణం

- బ్లీచింగ్ పౌడర్ సంకేతం?

జ. $CaOCl_2$

- బ్లీచింగ్ పౌడర్‌ను తయారు చేసే ప్రక్రియలో బిళ్లల సున్నం, క్లోరిన్ వాయువుల్ని ట్యాంక్‌లోకి ఎలా ప్రవేశపెడతారు?

జ. ట్యాంక్‌లో వ్యతిరేక దిశలనుంచి

- బ్లీచింగ్ పౌడర్ తయారీకి కావాల్సిన పదార్థాలు?

జ. సున్నం, క్లోరిన్ వాయువు

- విరంజన చూర్ణాన్ని వేడిచేస్తే ఉత్పన్నమయ్యే వాయువు?

జ. క్లోరిన్

- తాగునీటిని శుభ్రపరచడానికి నీటికి దేన్ని కలుపుతారు?

జ. క్లోరిన్

- ఫాసిజీన్ ఫార్ములా?

జ. $COCl_2$

- టియర్ గ్యాస్ సంకేతం?

జ. Cl_3CNO_2

- క్లోరోఫామ్ రసాయన సంకేతం?

జ. $CHCl_3$

- D.D.T. అంటే?

జ. డైక్లోరో డై ఫినైల్ ట్రైక్లోరో ఈథేన్

- సేంద్రీయ పదార్థాలను ఆక్సీకరణం చేసి విరంజనం చేసేది?

జ. క్లోరిన్

- $\mathbf{MNO_2+4HCl \rightarrow .....?}$

జ. $MNCl_2 + 2H_2O + Cl_2$